ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 17-04-2026 సంపుటి : 1 సంచిక :300 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే మూల్యం తప్పదు:

# లోక్‌సభలో మోదీ

- గిఫ్ట్ కాదు.. ఇది హక్కు
- రిజర్వేషన్లతో..లోక్‌సభలో మహిళలకు 272 సీట్లు
- ఆ పార్టీలకే మనుగడ..
- దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు..
- నాకు క్రెడిట్ వద్దు.. మీరే తీసుకోండి



మహిళా రిజర్వేషన్లను తీసుకురావడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు . చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు ఉద్దేశించిన 3 కీలక బిల్లులను కేంద్రం నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. వీటిపై చర్చలో భాగంగా ప్రధాని మోదీ సభలో ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే వారు మూల్యం చెల్లించుకోక తప్పదంటూ విపక్షాలను హెచ్చరించారు."దేశ పార్లమెంట్ చరిత్రలో ఈ రోజును మర్చిపోలేం. మహిళా రిజర్వేషన్ గొప్ప బిల్లు. ఈ చారిత్రక సమయంలో పాలు పంచుకోవడం నా అదృష్టం.

## ఏపీలో 38, తెలంగాణలో 26 స్థానాలు



" తెలంగాణలో ప్రస్తుత లోక్‌సభ సీట్లు 3.13శాతంగా ఉన్నాయి. 26కు పెంచాక మొత్తం సీట్లలో తెలంగాణ శాతం 3.18కు పెరుగుతుంది. దక్షిణాదిలో మొత్తం ఎంపీ స్థానాలు 129 (23.76శాతం) నుంచి 195 (23.97శాతం)కు పెరుగుతాయి. దక్షిణాదికి అన్యాయం ఎలా జరుగుతుందో సభ్యులు చెప్పాలి. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. మొత్తం సీట్లలో 33శాతం మహిళలకు రిజర్వ్ అవుతాయి. జనరల్ స్థానాల్లోనూ మహిళలకు అవకాశమిస్తే వారి ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

## యుద్ధానికి త్వరలో ముగింపు


**అందుకు చేరువగా ఉన్నాం**
**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు**
**రెండో విడత చర్చలకు మధ్యవర్తుల ప్రయత్నాలు**
**టెహ్రాన్‌లో మునీర్ బృందం**



కైరో, వాషింగ్టన్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం త్వరలోనే ముగుస్తుందని.. అందుకు అత్యంత చేరువగా ఉన్నామని పేర్కొన్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందనీ చెప్పారు. ఇక అమెరికా-ఇరాన్ మధ్య రెండో విడత చర్చల ఏర్పాటుకు మధ్యవర్తుల ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.

## మంత్రుల సింగపూర్ పర్యటన..

# సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి: ఈ నెల 21న సింగపూర్ వెళ్లనున్న 9మంది మంత్రుల బృందంతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, జనార్దన్‌రెడ్డి తదితరులకు దిశానిర్దేశం చేశారు. సింగపూర్‌లో పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. అక్కడి విధానాలను రాష్ట్రంలో ఎలా అమలు చేయవచ్చో పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో అమలు చేయగలిగే ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని, తెలుసుకున్న విధానాలను అందరికీ చెప్పి ఉత్తమ విధానాల అమలుకు కృషి చేయాలని సూచించారు. ఆర్డర్, రోడ్లు, పర్యాటక రంగాలను పరిశీలించనుంది.

## జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలు

*"తల్లిని తరిమేసి, చెల్లిని గెంటేసిన జగన్‌కు దైవం అంటే భక్తి లేదు. దేశం అంటే ద్వేషం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు.*



## అలాగైతే రాష్ట్రం ఏర్పాటుకు భాజపా ఎందుకు మద్దతిచ్చింది?

**ఆంధ్రప్రదేశ్ విభజన ఇండియా-పాక్ విభజన లాంటిదైతే భాజపా ఎందుకు మద్దతు తెలిపిందని ప్రశ్నించారు.**



హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటును ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చిన భాజపా ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రజలను అవమానించారని అన్నారు. ఉమ్మడి తెలంగాణ ప్రజలకు తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాల కల



- మహిళా రిజర్వేషన్ బిల్లు మొట్టమొదట 1996లో ప్రవేశపెట్టారు.
- "ఈ బిల్లు పాస్ కావడం మహిళల దశాబ్దాల కల. 2023లో మద్దతిచ్చిన కాంగ్రెస్..

## రాజ్యసభ ఎంపీగా వేం నరేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం



తెలంగాణ ప్రజలు, సమస్యలు, రాష్ట్ర హక్కులు, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి పోరాటం చేస్తానని అన్నారు.

## మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉంది

***2019 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చామని గుర్తు చేశారు.***



అమరావతి: పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టసవరణ బిల్లులు పార్లమెంట్ ముందుకు రావడాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతించారు. మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉందన్నారు. ఈ సవరణతో చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు. సమర్థులైన మహిళలు దృఢమైన కుటుంబాలను తయారు చేస్తారని, దృఢమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయని పవన్ వ్యాఖ్యానించారు.

## ఈ నెల 25 నుంచి 27 వరకు తిరుమలలో శ్రీపద్మావతి పరిణయోత్సవాలు



తిరుమల: శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ఏప్రిల్ 25 నుంచి 27 తేదీ వరకు తిరుమలలో ఘనంగా జరగనున్నాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో తొలిరోజు శ్రీమలయప్పస్వామివారు గజవాహనం, రెండోరోజు అశ్వవాహనం,

## తెలంగాణ ఏర్పాటును కించపరిచిన ఆ ఎంపీని బర్తరఫ్ చేయాలి



హైదరాబాద్: ఆత్మ త్యాగాలు చేసి, ప్రజాస్వామికంగా తెలంగాణ సాధించుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర భాజపా నేతలు మౌనంగా కూర్చున్నారని మండిపడ్డారు.

## పెట్టుబడులపేరుతో రూ.200 కోట్ల మోసం.. ప్రధాన నిందితుడి అరెస్టు



# ఆదర్శ పూర్వ విద్యార్థుల ప్రతిభ

**- స్టేట్ 3,6,7 ర్యాంకుల సాధించిన విద్యార్థులు**
**- ఆదర్శ మా విద్యకు పునాది... ర్యాంక్ విద్యార్థులు...**
**- విద్యార్థులను అభినందించిన ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు**



గాయత్రి వార్తలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పూర్వ విద్యార్థులు సత్తా చాటారు. స్టేట్ లో 3,6,7 ర్యాంకులను సాధించారు. ఆదర్శ హై స్కూల్ తరఫున ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలో అత్యున్నత స్థాయిలో ప్రతిభ చాటిన పూర్వ విదార్థులను ఆదర్శ స్కూల్ ప్రాంగణంలో చైర్మన్ కనకరాజు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ 2వ సంవత్సరం బైపీసీలోపి. సరయు 991 /1000మార్కులు స్టేట్ 3 వ ర్యాంక్,ఎస్. చరిష్మా 988/1000 మార్కులు 6వ ర్యాంక్,ఇంటర్ 1వ సంవత్సరం ఎంపీసీ లో వై. దీప్తి 463/470మార్కులు 7వ ర్యాంక్ సాధించారు. స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన సరయు గతంలో గోకవరం మండలంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయం ఆదర్శ విద్యాసంస్థల పునాదే కారణమని విద్యార్థులు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యను మాకు ఆదర్శ అందించిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ అతి పేద కుటుంబం నుంచి వచ్చిన మా పిల్లలకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడానికి ఆదర్శ విద్యాసంస్థ ఈ యొక్క బోధనా విధానం, క్రమశిక్షణ కారణమన్నారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ఆదర్శ స్కూల్ పేరును నిలబెట్టినందుకు గర్వంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను సాధించాలని విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ సెక్రెటరీ డాక్టర్ నాగమణి, కోఆర్డినేటర్ శ్రీనివాస్, హెడ్మాస్టర్ సత్యనారాయణ మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సిరిపురం పి ఎం శ్రీ జడ్పీహెచ్ స్కూల్లో మన ఊరు - మన బడి( బడిబాట) విద్యార్థులతో ర్యాలీ

**- మన ఊరి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించండి - హెచ్ఎం లక్ష్మి దుర్గ**

గాయత్రి వార్తలు : మేడికొండూరు మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ దుర్గ ఆధ్వర్యంలో మరియు వ్యాయామ ఉపాధ్యాయులు శరత్ బాబు పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రామములోని వీధులలో బడిబాట తో కూడిన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మన ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల లోనే విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పించి, ఊరినీ బడిని కాపాడాలని కోరుతూ గ్రామస్తులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుతం గ్రామములో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అనేకమైన సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు వారి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుకునే విధంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులు విద్యను బోధిస్తు ఉన్నారని, తెలుగు మరియు ఇంగ్లీష మీడియంలో విద్యాబోధన ఉందని, కార్పొరేటు స్కూళ్లను తలదన్నేలా మన ఊరు మన పాఠశాల అన్ని సౌకర్యాలు కలిగి ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులకు పైసా ఖర్చు లేకుండా తమ బిడ్డలను మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దుకోగలరని, గ్రామంలోని ప్రజలకు మన పాఠశాల పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలోని పాఠశాల గూర్చి ప్రజలకు కరపత్రాలను అందజేశారు. పీఎం శ్రీ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విశాలమైన తరగతి గదులతో, విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగంతో ప్రత్యేకమైన స్టడీ అవర్స్ తో ముఖ్యంగా స్ఫూర్తి ఫౌండేషన్ వారి ప్రత్యేకమైన ట్యూషన్ నిర్వహణతో, పాఠశాల దినదిన అభివృద్ధిలో అధికమించిందని ప్రైవేటు స్కూళ్లలో ఉన్న అవకాశాలకు మించిన సౌకర్యాలు మన పాఠశాలలో ఉన్నాయని, డబ్బుతో పనిలేదని మీ బిడ్డలను మన ఊరిలోనే మన బడిలోనే చేర్పించాలని ర్యాలీ కార్యక్రమములో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ల్యాబ్, త్రాగునీరు, విశాలమైన క్రీడా ప్రాంగణం, స్టడీ అవర్స్, లైబ్రరీ, మధ్యాహ్న భోజనం, ప్రతి విద్యార్థికి 15000 తల్లికి వందనం, ప్రతి నెల వైద్య




పరీక్షలు, ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ బుక్స్, మూడు జతల బట్టలు, బెల్టు , షూ లు మరెన్నో అనేకమైన వసతి సౌకర్యాలతో విద్యార్థులకు అందుబాటుగా ఉన్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ దుర్గ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నందిరాజు. లక్ష్మీ దుర్గ మరియు ఉపాధ్యాయులు జె. శ్రీదేవి, ఏ. బాలచంద్రారెడ్డి, వి. వీరాంజనేయులు సిహెచ్ . బాల శివరయ్య, జె. సామ్రాజ్యలక్ష్మి, షేక్. రజియా, ఈ. శకుంతల, ఎస్. విజయభారతి, షేక్. పరదేశ్, ఎం .బాబు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పావులూరు. శరత్ బాబు, విద్యార్థులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# అవధులు లేని ఆనందంతో కళాశాల సిబ్బందిని అభినందించిన - మూల్పూరి. చంద్రశేఖర్

గాయత్రి వార్తలు : గుంటూరు జిల్లా మేడికొండూరు పరిధిలోని సిరిపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో దాదాపు 97% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా, సిరిపురం గ్రామ నివాసి, ఉత్సాహపరుడు, సహాయ తత్పరతాపరుడు, మూల్పూరి. చంద్రశేఖర్ ఈరోజు గురువారం అవధులు లేని ఆనందంతో, గ్రామంలోని కళాశాలకు చేరుకొని కళాశాల సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలోనే కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఇంటర్మీడియట్ ఫలితాలను సాధించే విధంగా కళాశాల సిబ్బంది



కృషి చేస్తున్నట్లు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. బాల మోహన్ రావు తో మాట్లాడుతూ, నాకు ఎంతో సంతోషంగా ఉందని, నా పెద్ద కుమారుడు కూడా ఈ కళాశాలలో ప్రథమ బ్యాచ్ విద్యార్థి అని, ముఖ్యముగా స్వర్గస్తులైన మా నాన్న మూల్పూరి. రమణయ్య ఈ కళాశాల స్థాపనకు ఆయన కృషి వర్ణించలేనిదని, గుర్తు చేస్తూ కళాశాల సిబ్బంది యొక్క కృషి పట్టుదల, విద్యార్థుల కష్టానికి ఫలితమే ఈ కళాశాలకు ఇంత ఉత్తీర్ణత రావడం నాకు అవధులు లేని ఆనందంగా ఉందని, ముఖ్యముగా కళాశాలలోని తెలుగు అధ్యాపకురాలు పేరం. శాంతిని మెచ్చుకుంటూ ఆమె కృషి వల్ల కొందరు విద్యార్థులకు తెలుగు సబ్జెక్టులో నూటికి నూరు శాతం రావడం ఎంతో గొప్ప విషయంగా భావించి, కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో తెలుగు అధ్యాపకురాలైన పేరం. శాంతి మేడంకు తామర పుష్పాన్ని అందజేస్తూ, ఆమెకు మరియు కళాశాల సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా బిషప్ కె. పాల్ రాజ్

గాయత్రి వార్తలు : మండల పరిధిలోని ద్రాక్షారమ పరిసర ప్రాంతాల లో గల 35 చర్చిల పాస్టర్లు సమావేశంలో ఫెలోషిప్ అధ్యక్షులుగా బిషప్ కే పౌలు రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పి విజయరత్నం, కార్యదర్శిగా ఎస్ . ఇజ్కియా రాజ్. కోశాధికారిగా వి. సందీప్, నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం బిషప్ కే ఆనందకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పరిసర ప్రాంతాల పాస్టర్లు , బిషప్ సురేష్ కుమార్, బిషప్ చిన్నారావ్, కాజులూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు స్టీవెన్, మాజీ అధ్యక్షులు బిషప్ కృపానందం తదితర పాస్టర్లు పాల్గొన్నారు.



# ప్రత్తిపాడులో వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఘన ఏర్పాట్లు

**- ఆలయ కమిటీ చైర్మన్ వెలుగుల నాని**



గాయత్రి వార్తలు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ నెల 9 నుంచి 20 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. వేగులమ్మ అమ్మవారి ఆలయంతో పాటు ప్రధాన రహదారి గాంధీ సెంటర్ నుంచి ఆంజనేయ స్వామి ఆలయ సెంటర్ వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 17న జాగారం ల్,18న శక్తి వేషాలు,గరగ నృత్యాలు,డీజే నృత్యాలు,కోబ్రా డాన్సులు 19న సంగీత విభావరి 20న వినూత్న బుర్రకథ తీర్థ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల కొండలరావు (నాని )తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎల్. హెచ్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పి.ఎం. ఉష. పథకం కింద 13 లక్షల రూపాయల ఫర్నిచర్

గాయత్రి వార్తలు :



స్థానిక లకిరెడ్డి హానిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ పథకమైనటువంటి ప్రధానమంత్రి ఉచితశిక్ష అభియాన్ నిధుల ద్వారా కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాల కొరకు 13 లక్షల రూపాయల విలువైన పరికరాలను ప్రభుత్వం అందచేసింది ఈ పథకం ద్వారా అల్మరాస్, కంప్యూటర్ డెస్క్స్,స్టడీ చైర్స్, టీచింగ్ టేబుల్స్ మొదలగు సామాగ్రిని అందజేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇల్లా రవి తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మా కళాశాలలోని డిగ్రీ విద్యార్థులకు మరింత మెరుగైన సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందజేస్తామని హామీ ఇచ్చారు.

# అనధికారకంగా ఉన్న టాప్ కనెక్షన్ లు తొలగించాలి - నూతనంగా నిర్మించిన గృహాలకు ఇంటి పన్ను వేయాలి




గాయత్రి వార్తలు : గ్రామపంచాయతీ ఆస్తులను పరిరక్షించుకుంటూ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రం అమృతలూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం పంచాయతీ కార్యదర్శి,బోగాది తిరుమలరావు అధ్యక్షతన, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి,డిప్యూటీ ఎంపీడీవో జొన్నలగడ్డ వినయ్ బాబు పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ,నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో అనధికారకంగా ఉన్న నీటి పంపు కనెక్షన్లు తొలగించాలని,నూతనంగా నిర్మించిన గృహాలకు ఇంటి పన్ను వేసి గ్రామపంచాయతీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. గ్రామంలో శానిటేషన్ పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా సిబ్బంది ఏర్పాటు చేయాలన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి సిబ్బంది ఓ ప్రణాళిక తయారుచేసి ఆ దిశగా పనిచేయాలన్నారు. గ్రామపంచాయతీకి ఆదాయ వనరులు పెంచుకొని,సిబ్బంది వేతనాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు మరమ్మతుకు 50 శాతం మండల పరిషత్ నిధులు అందిస్తానన్నారు. దళితవాడలో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా చేపట్టే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో,బి. మారుతి శేషమాంబ, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ అధికారిణి,చదలవాడ ఉమాదేవి, అంగన్వాడి సూపర్వైజర్, నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒమ్మంగిలో రామిశెట్టి నాని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు

గాయత్రి వార్తలు :



ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో జరిగిన ఈ వేడుకలు పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు.ఆయన రామిశెట్టి నాని చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నాని సేవలు,పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గిరిబాబు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామంలో నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నానికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పన నాయుడు,కొప్పన గంగారావు,సాధనాల అప్పారావు, తిరగటి మణి ప్రకాష్,పలివెల సూర్య ప్రకాష్,చింతపల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి రామిశెట్టి నాని కృతజ్ఞతలు తెలియజేశారు.

## రామచంద్రపురం లో ఇంటర్ పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన నారాయణ జూనియర్ కాలేజ్ విద్యార్థులు

గాయత్రి వార్తలు :



రామచంద్రపురం పట్టణంలోని నారాయణ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్ పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు .
2025 -26 మార్చి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో నారాయణ విద్యార్థులు ఎవరికి సాధ్యం కాని విధంగా 95 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా రామచంద్రపురం పట్టణంలో అత్యధికంగా మార్కులు సాధించారని చిన్నారులను ప్రిన్సిపల్ అభినందించారు. 470 కి కాను 465 మార్కులతో పట్నంలోని మొదటి స్థానంలో నిలిచిందని టీ.దివ్య వైష్ణవి 465, డి.వి.పి.మణివర్షిని 464, ఎన్.వి.పద్మావతి 464, ఎన్.హెచ్.వరుణ్ 463, కే.లావణ్య 463, పి.నాగేశ్వరి 461, బి.ఈశ్వరి 460, జి.ప్రభాకర్ 460 మార్కులు పొందారని ఈ సందర్భంగా డీజీఎం కృష్ణ,డీన్ సురేష్,ప్రిన్సిపల్ గోవిందరాజులు అన్నారు.అంతేకాకుండా ఈ ఫలితాల లో 400 మార్కులు పైబడి 50 మంది విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారని అన్నారు.ఈ విజయానికి కారణమైన అధ్యాపకులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుధీర్ రెడ్డి సూచనలతో టీడీపీ మరింత బలోపేతం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరథాచారి మరియు ఎం సుబ్బయ్య తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో పాటు ప్రజాసేవలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చూపుతున్న అంకితభావం కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ఆత్మగౌరవ సంరక్షణ నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు చూపిన మార్గంలోనే ముందుకు సాగుతున్నామని పేర్కొంటూ, తాను చేపట్టిన ప్రతి కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూర్తి మద్దతు అందిస్తున్నారని చెప్పారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్యంగా శ్రీకాళహస్తి అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మరింత చిత్తశుద్ధితో పని చేస్తానని దశరథాచారి స్పష్టం చేశారు.అలాగే కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం దిశగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ముందుకు సాగుతామని తెలిపారు. కార్యకర్తే అధినేత అనే సిద్ధాంతాన్ని బలపరుస్తూ పార్టీని ప్రజల్లో మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని అన్నారు.
9

# ప్రభుత్వ వసతి గృహాల్లో సౌకర్యాల మెరుగుదలే లక్ష్యం

**- సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్. ఐఏఎస్**

గాయత్రి వార్తలు :
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్.ఒంగోలునగరంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థుల బాలురు ఽ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో సుమారు గంట పాటు ముఖాముఖిగా మాట్లాడి, విద్యా ప్రమాణాలు మరియు వసతి గృహాల్లో అందుతున్న సౌకర్యాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ఆత్మీయ సంభాషణ -- కెరీర్ గైడెన్స్ చర్చించారు ముందుగా కళాశాల బాలుర వసతి గృహం-2ను సందర్శించిన ఆయన.అనంతరం జే.డి. శీలం భవనంలోని బాలికల వసతి గృహాలు 2 ఽ 3 ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ..."మీరు గ్రామీణ ప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో ఇక్కడికి వచ్చారు. కష్టపడి చదవడమే కాకుండా, ఉన్నత లక్ష్యంతో కెరీర్ ముందుకు సాగాలి. కేవలం డిగ్రీలతో ఆగిపోకుండా గ్రూప్-1, సివిల్ సర్వీసెస్ వంటి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఐఏఎస్ అధికారులుగా





సమాజానికి సేవ చేయాలి అని వారిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు తమ ఆశయాలను ప్రిన్సిపల్ సెక్రటరీ కి వివరించారు: ఈర్ల మల్లీశ్వరి (డిగ్రీ సెకండ్ ఇయర్. సబ్ ఇన్‌స్పెక్టర్ అవ్వడమే తన లక్ష్యమని తెలిపారు. జేస్టావతి హరిణి (డిగ్రీ ఫస్ట్ ఇయర్ గ్రూప్స్ పరీక్షలకుసిద్ధమవుతున్నట్లు వివరించారు.విద్యార్థులఆశయాలను తెలుసుకున్న ఆయన, వారు రాసిన అసైన్‌మెంట్ నోట్స్ మరియు అకాడమిక్ రికార్డులను స్వయంగా పరిశీలించి వారిని అభినందించారు.సౌకర్యాల పరిశీలన - కొత్త నిర్ణయాలువసతి గృహాల్లోని వంటగది, డైనింగ్ హాల్‌ను పరిశీలించిన. ఎం ఎం నాయక్ ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూమరియుపరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని చర్యలు చేపడుతూ ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు:డైనింగ్ హాల్ మెరుగుదల ఈ రెండు వసతి గృహాలకు అత్యాధునిక డైనింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన అంచనాలను వెంటనే పంపాలని డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్ ని ఆదేశించారు.లైబ్రరీ ఏర్పాటు.. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా లైబ్రరీ సదుపాయం కల్పిస్తామని హామీ ఇస్తూ, దీనిపై కూడా తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్.ఎస్.సి కార్పొరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్. జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి వరలక్ష్మి. ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ. రబియా బేగం. హెచ్.డబ్ల్యూ.ఓలు శిరీష, శ్రీలత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన-2027 'స్వీయ గణన' కార్యక్రమం






**- ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలి**

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి.**

గాయత్రి వార్తలు :
గురువారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి. చిన ఓబులేసు ఆధ్వర్యంలో 'స్వీయ గణన' కింద తమ వివరాలను తామేస్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జనగణన-2027 ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటిసారిగా 'స్వీయ గణన' కార్యక్రమంలో భాగంగా వివిధ వర్గాల ప్రజలు తామే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదుచేసుకునేందుకు వీలుగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు 15 రోజుల పాటు షెడ్యూల్ జారీ చేయడమైనదన్నారు. అందులో భాగంగా గురువారం నేనుస్వయంగా జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసుఆధ్వర్యంలో 'స్వీయ గణన' కార్యక్రమం నిర్వహణలో భాగంగా మా కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడంజరిగిందన్నారు. ప్రకాశం జిల్లా లోని గ్రామీణ ప్రాంతంలో 2412 బ్లాకులుగా, పట్టణ ప్రాంతంలో 845 బ్లాకులుగా మొత్తం 3255 బ్లాకుల్లో జనగణన కార్యక్రమం జరుగు తుందని, అందుకు గాను క్షేత్ర స్థాయి సిబ్బందిని నియమించడంతో పాటు వీరికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మే 1వ తేదీ నుండి నెల రోజుల పాటు ఎన్యుమరేటర్స్ వచ్చి ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈజనగణనలో ఎ కుటుంబం మిస్ కాకుండా చూడాలని, ఈ విషయమైఎన్యుమరేటర్స్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలు అందుబాటులో వున్న సమయాన్ని ఎన్యుమరేటర్స్ కూడాపరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా ఈ జనగణన కార్యక్రమానికి సహకరించి తమ వివరాలను తెలియచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల తహసిల్దార్ ఆంజనేయులు,జనగణన నమోదు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెద్దనాపల్లిలో జనగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

**- మొదటగా జనగణనలో ఎంపీపీ వివరాల నమోదు**

**-ప్రజా సేవల సమర్థ అమలుకు జనగణన కీలక అడుగు**

**-ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి**

గాయత్రి వార్తలు :
ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో జనగణన కార్యక్రమం కార్యక్రమాన్ని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి నివాసం వద్ద అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ వర్మ కార్యక్రమాన్ని ప్రారంభించి జనగణన ప్రాముఖ్యతను వివరించారు.గ్రామంలోని ప్రతి ఇంటి వివరాలు సక్రమంగా సేకరించడం ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి వ్యక్తికి చేరేలా చేయవచ్చని ఎంపీడీఓ వర్మ



పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ జనగణన కార్యక్రమం గ్రామాభివృద్ధికి పునాది వంటిదని తెలిపారు.ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరణ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ స్థాయి అభివృద్ధి ప్రణాళికలు మరింత పకడ్బందీగా రూపొందించడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు,ఆర్థిక స్థితి, విద్య, వృత్తి, ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను నమోదు చేసే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.సర్వే సజావుగా సాగేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రజలు పూర్తి సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కుక్కునూరులో బడిబాట కార్యక్రమం

**– యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
కుక్కునూరు మండల కేంద్రంలో యుటిఎఫ్ బడిబాట కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ బడులను కాపాడుకుందాం ప్రభుత్వ బడులలోనే మంచి చదువు ఉందనే నినాదంతో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం జరిగింది. దీంట్లో భాగంగా బైక్ జాత జరిగింది. మండల విద్యాశాఖ అధికారులు,మండల పరిషత్తు ఆఫీసు సిబ్బంది బైక్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు ప్రభుత్వ బడులలో పిల్లలను చదివించుకునే విధంగా తల్లిదండ్రులలో చైతన్యం




కల్పించడమే ఈ బైక్ ర్యాలీ ఉద్దేశమని జిల్లా కార్యదర్శి బి బాలకృష్ణ చెప్పారు. మండలంలోని యుటిఎఫ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు కుకునూరు నుండి వేలేరు వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర గ్రామ గ్రామాన తిరుగుతూ చైతన్యం కల్పిస్తూ ,కరపత్రాలు పంచుతూ ర్యాలీ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో మండలానికి 84 మంది కొత్త ఉపాధ్యాయులు రావడం వలన పాఠశాలలో ఉపాధ్యాయుల చాలా చక్కగా బోధన చేయుటకు సిద్ధంగా ఉన్నారు అని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు ఎ. ధనలక్ష్మి. టి. గిరిభగవాన్ దాస్ ప్రోత్సాహం తెలియజేశారు. ఈ ర్యాలీ లో పాల్గొని బడిబాట కార్యక్రమం ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వాంకుడోత్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి. సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్లు టి రత్న కిషోర్. ఎం. బిందు మాధవి,జిల్లా కౌన్సిలర్ డి. రాశి మిగతా యూటీఎఫ్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా లో రెండవ స్థానం

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి విభాగంలో చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 979 మార్కులతో నియోజకవర్గం ప్రధాన కేంద్రమైన చింతలపూడి



మండలం కంచన గూడెం గ్రామానికి చెందిన మారుమూడి చరిష్మా జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా చింతలపూడి నియోజవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తన క్యాంపు కార్యాలయమునకు పిలిపించుకుని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి విద్యా వ్యవస్థలో అత్యద్భుతమైన పురోగతి కనిపిస్తుంది, అందులో భాగంగానే ఈరోజు మనం చూస్తున్న ఇంటర్మీడియట్ ఫలితాలు అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో రెండవ స్థానంలో అగ్రగామిగా నిలవడాన్ని అభినందిస్తూ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# "సైనిక్ "ఎంట్రన్స్ లో సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం

**– అద్భుతమైన విద్యా నైపుణ్యాన్ని కలిగిన విద్యార్థి "కార్తికేయ "హెచ్.ఎమ్. దారయ్య**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
పెదరావిగూడెంలోని ఎం పి యు పి ఎస్ పాఠశాల విద్యార్థి కార్తికేయ ఇటీవల విడుదల చేసిన సైనిక్ ఫలితాలలో విజయం సాధించి కలికిరిలో సీటు సాధించినందుకు పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ధారయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులందరూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఎల్లప్పుడూ మా పాఠశాల అందుబాటులో ఉంటుందని మా ఉపాధ్యాయులందరూ ఎంతో శ్రద్ధ వహించి విద్యార్థులను మెరికలాంటి విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు .ఇటువంటి నవోదయ,సైనిక్,స్పెల్బీ లాంటి పోటీ పరీక్షలలో పాల్గొనే విధంగా విద్యార్థులను తయారు చేస్తుంటాం అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికీ పాఠశాల పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ పార్థు, జనసేన నాయకులు గాడిద వెంకటేశ్వర్లు విద్యార్థి కార్తికేయను సన్మానించిన వారిలో ఉన్నారు. వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇటువంటి పోటీ పరీక్షలకు పాల్గొంటూ మంచి ఫలితాలను సాధిస్తున్న విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ వంతుగా సహకారం అందిస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ధారయ,సర్వయ్య, అక్కమ్మ,రాము,విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు ,పాఠశాల విద్యార్థులు పాల్గొని కార్తికేయకు మంచి భవిష్యత్తు కలగాలని కోరారు.

# జనగణన మొదటి దశ తణుకులో ప్రారంభం

**– ప్రారంభించిన తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**



జన గణన -2027 లో భాగంగా మొదటి దశ కింద గురువారం నుంచి ఇళ్ల లెక్కింపు వాటిలో వసతుల గణన ప్రారంభమైంది. ఈ మేరకు గురువారం స్థానిక కూటమి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ విధానంలో చేపట్టిన స్వీయ గణనకు సదుపాయం ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఈనెల 30 వరకు 15 రోజులు పాటు స్వీయ గణనకు అవకాశం ఉంటుందని తెలిపారు. సంబంధిత అధికారులు సిబ్బంది వచ్చిన సమయంలో ప్రజల వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు ఒక మైలురాయి

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు భారత రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి మద్దతుగా పశ్చిమ గోదావరి జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నరసాపురంలో విశేష కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు దిశగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి నాయకత్వంలో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా: ముళ్ళపూడి రేణుక






మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సంకల్పంతో తీసుకున్న ఈ నిర్ణయం మహిళల రాజకీయ సాధికారతకు కొత్త దిశను నిర్దేశిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం, స్వావలంబన కోసం అనేక కీలక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని ఆమె అన్నారు. ఈ బిల్లుతో మహిళలకు రాజకీయ రంగంలో మరింత ప్రాధాన్యం లభించి, సమాన హక్కులు మరియు అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిధ రాజు హాజరయ్యారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల విద్యార్థినిలు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# శ్రీకాళహస్తి ఆలయంలో కీలక నిర్ణయాలు...

## రాహు-కేతు పూజలో మార్పులు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**
శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం మరియు స్థానిక ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. నేడు జరిగిన సమావేశంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించే చర్యల్లో భాగంగా రూ. 500 రాహు-



కేతు పూజను రద్దు చేయాలని నిర్ణయించారు.
అదే సమయంలో స్థానిక పేద ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా శ్రీకాళహస్తి పట్టణం మరియు మండల పరిధిలోని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ప్రతి బుధవారం కేవలం రూ. 100కే సామూహిక రాహు-కేతు పూజ నిర్వహించేందుకు ఆమోదం తెలిపారు. విశిష్ట సేవల విభాగంలో మార్పులు చేస్తూ రూ. 5,000 రాహు-కేతు పూజ టికెట్ ధరను రూ. 6,000కు పెంచారు. మరోవైపు ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూ లైన్లలో సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు దర్శన సమయాన్ని కూడా పెంచాలని ఆలయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాలతో భక్తులకు మెరుగైన సేవలు అందడంతో పాటు స్థానిక ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పాలకమండలి భావిస్తోంది.

# ప్రభుత్వ, సాఫ్ట్వేర్, విద్యా రంగ నిపుణులతో వి.ఎం పల్లి ప్రత్యేకత

**– చెడు మార్గాలకు దూరంగా...**
**యువతకు సానుకూల సందేశం**

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,గాయత్రి వార్తలు :**
వి.ఎం పల్లిపై ప్రజల్లో ఉన్న అపోహలకు చెక్ పెడుతూ, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ఒకచోట చేరి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టూ టౌన్ సీఐ నాగరాజు మాట్లాడుతూ, వి.ఎం పల్లి గురించి ఉన్న తప్పుడు అభిప్రాయాలను ఖండించారు. ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, సాఫ్ట్వేర్ రంగ నిపుణులు, విద్యా శాఖలో ఉన్నత హోదాల్లో పనిచేస్తున్న ప్రతిభావంతులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. సుమారు 75 మందికి పైగా ఉద్యోగులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో సేవలందిస్తున్నారని




పేర్కొన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా మంచి దిశగా ముందుకు సాగాలని, ప్రభుత్వం కూడా వారికి అన్ని విధాల సహకరిస్తుందని ఆయన సూచించారు. వి.ఎం పల్లి ప్రతిభావంతులకు పుట్టినిల్లుగా నిలుస్తోందని అన్నారు. అలాగే యువత కోసం బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలు ఉత్సాహభరితంగా, కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వి.ఎం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మల్లికార్జునరావు, ఉపాధ్యక్షుడు గంగ కుమార్, సభ్యులు సురేష్ బాబు, సునీల్, పెంచల్ కుమార్, సురేష్, లోకేష్, యుగంధర్, మోహన్, అజయ్ కుమార్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
7

# బాలకృష్ణను కలిసిన జనసేన నాయకుడు నవీన్ కుమార్

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను శ్రీకాళహస్తి జనసేన నాయకుడు పసుపులేటి నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాజ్ హోటల్లో జరిగిన ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.
ఈ సందర్భంగా నవీన్ కుమార్, శ్రీకాళహస్తి ఈశ్వర స్వామి వారి ప్రసాదాన్ని బాలకృష్ణకు అందజేసి, శాలువాతో సత్కరించారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే సాయం

**– రూ. 8.65 లక్షల ఎల్.ఓ.సీ అందచేసిన ఎమ్మెల్యే బాలరాజు**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
బుట్టాయిగూడెం మండలం నూతిరామన్నపాలెం గ్రామానికి చెందిన జరబాల సాయి రామ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం కారణంగా ఆయనకు తక్షణ వైద్య సహాయం అవసరమైనప్పటికీ, కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో చికిత్సను కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని కలిసి తమ



సమస్యను వివరించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, మానవత్వంతో ముందుకు వచ్చి మెరుగైన వైద్యం అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. బాధితుడికి ఉత్తమ వైద్య సేవలు అందేలా రూ. 8 లక్షల 65 వేల లోన్ ఆఫ్ క్రెడిట్ ను మంజూరు చేయించారు. ఈ సహాయం ద్వారా సాయి రామ్కు అవసరమైన వైద్యం నిరాటంకంగా కొనసాగేందుకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయంలో అండగా నిలిచి సహాయం చేసినందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సేవలను స్థానికులు కొనియాడారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.